ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం 07 ఆగస్టు 2026

# అంబర్ పేటల్లె అమ్మోరు జాతర.. ఇగ వేరే లెవెల్ రచ్చే..!



- ఏడు దశాబ్దాల పురానీ..అన్ని కులాలు అమ్మోరి సేవలో ఫిదా!
- ఎల్లుండి సండే బోనాలు..ఆవలెల్లుండి మండే రంగం..
- మహంకాళీ అమ్మోరి ఆలయం మస్తుగ ముస్తాబు!



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:

హైదరాబాద్‌లో బోనాల జాతర అంటే ఒక ఊపు. అంబర్ పేట మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు సిటీలోనే టాప్-3 లో ఉన్నది. ఇక్కడ కాంక్రీట్ జంగల్ పెరిగినా, జాతర వస్తే మాత్రం పక్కా పల్లెటూరి వాతావరణం కనిపిస్తుంది. అమ్మవారితో ఇక్కడి జనాలకు ఏడు దశాబ్దాల అనుబంధం ఉంది. ఘటం బయలుదేరినప్పటి నుండి రంగం వరకు, సోమవారం అమ్మవారిని సాగనంపే వరకు ప్రతి కుల వృత్తి వంశపారంపర్యంగా అమ్మోరికి సేవ చేస్తూనే ఉన్నారు.





మోర పండిత్ ముదిరాజ్ ఫ్యామిలీ ఘటం ఊరేగింపు: జాతరకు 14 రోజుల ముందే అంబర్ పేట గల్లీల్లో అమ్మవారి ఘటాన్ని వంశపారంపర్యంగా మోర పండిత్ ముదిరాజ్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు ఊరేగిస్తారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ, అందరికీ అమ్మవారి దర్శనభాగ్యం కల్పిస్తున్నారు.

**పోతరాజుగా బండి ప్రవీణ్ కుమార్ గౌడ్:**
అమ్మవారికి ఇష్టమైన పోతరాజుగా బండి ప్రవీణ్ కుమార్ గౌడ్ రచ్చ చేస్తాడు. పూర్వం వాళ్ళ నాన్న దివంగత యాదయ్య గౌడ్ కూడా దశాబ్దాల కాలం గుడి పోతరాజుగా ఉన్నాడు.

**అమ్మోరికి సాక:**
అమ్మవారు కొలువుదీరిన ప్రదేశానికి ఎదురుగా గౌడ వృత్తికి చెందిన యాదమ్మ కుటుంబ సభ్యులు అమ్మవారికి కల్లు కుండతో సాకను సమర్పిస్తారు. ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం.

**బలిగంప:**
దుష్టశక్తుల ఆకలి తీర్చి, జనాలను రక్షించడానికి బలిదానం చేసారు. మేదరి కుటుంబానికి చెందిన జే. పెద్ద శ్రీనివాస్ వెదురు గంపలు తయారు చేస్తారు. నిమ్మకాయలు, జంతు రక్తం, గుమ్మడికాయలతో నిండిన రక్తపు గంపను ఊరి పొలిమేరలకు తీసుకువెళ్లి బోకి కుర్లోల శ్రీకాంత్, చాకలి తూముకుంట బాబురావు సోదరులు బలిగంపిస్తారు.

**తలారి ఫ్యామిలీ అలంకరణ:**
అమ్మవారి ఆలయానికి మామిడి తోరణాలతో పాటు అలంకరణను తలారి ముదిరాజ్ కుటుంబ సభ్యులు చేస్తారు. అమ్మవారికి కొత్త బట్టలు దర్జీ తుకారం కుమారుడు ప్రవీణ్ కుమార్ సమర్పిస్తారు. ఏడెల్లి కృష్ణ డప్పు, కొమ్ము నూతల కంటి సుభాష్, భరత్ నగర్ వాసులు వాయిద్యాలు వాయిస్తారు.

**అమ్మోరికి ఆభరణాలు:**
వడ్ల వృత్తికి చెందిన సత్యనారాయణ ఫ్యామిలీ చెక్క ప్రతిమలను తయారు చేస్తారు. ఎన్. శ్రీకాంత్ చారి అమ్మవారి ఆభరణాలను తయారు చేస్తారు. గుమ్మడికాయను నోటితో కొరికి బలిచ్చే గావు పట్టడం ద్వారా ఏడెల్లి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని నిర్వహిస్తున్నారు.

**రంగంపై ఏర్పుల విజయ్ కుమార్:**
కుమ్మరి దేవరుప్పల ఫ్యామిలీ ఇంటి నుంచి పచ్చికుండను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. బోనాల పండుగ మరుసటి రోజు రంగం కార్యక్రమంలో మల్లన్న గుడికి చెందిన ఏర్పుల విజయ్ కుమార్ ఆ పచ్చికుండపై నిలబడి భవిష్యవాణి వినిపించారు.



## పోతరాజుల కేక...
### గాంధీ బడి పిలగాళ్ల ప్రీ బోనాల కేక!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:

అంబర్‌పేట పటేల్ నగర్ గాంధీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌ల ప్రీ బోనాల పండుగ మస్తు కిర్రాక్ జరిగింది. బడి పిల్లలంతా రంగురంగుల బట్టలు వేసుకొని, నెత్తిన బోనాలు ఎత్తుకొని ధుమ్ము లేపిన్రు.. రామంతాపూర్, ఓల్డ్ పటేల్ నగర్‌లోని శ్రీ మహాకాళి అమ్మవారి గుడిల టీచర్లు, దాదాపు అందరూ కలసి దండాలు పెడుతూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నరు. ఈ సంబరాల్లో గాంధీ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ బి. బహదూర్ మోహన్ సింగ్ హాజరై సందడి చేసిండు. తీన్మార్ దప్పుల మోత... పిలగాళ్ల ఆటపాటల కేకలతో పటేల్ నగర్ గుడి కాడ బోనాల పండుగ పక్కా హైదరాబాద్ పైసల్‌వసూల్ రేంజ్‌ల ధూమ్‌గా సాగింది..



## రాకేష్ భాయ్‌కి "ఉత్తమ పబ్లిక్ రిలేషన్స్ అకడమిక్ కౌన్సెలర్ అవార్డు" చేతికిచ్చి తారీఫ్ చేసిన మంత్రి వివేక్ సారు..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:

నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వాళ్ళు దుమ్ములేపే ప్రోగ్రామ్ పెట్టిన్రు. ఇందులో మన తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ కొండేరు రాకేష్ వంజరికి "ఉత్తమ పబ్లిక్ రిలేషన్స్ అకడమిక్ కౌన్సెలర్ అవార్డు" దక్కింది. లక్డీకాపూల్‌లోని తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో జరిగిన ఈ ఫంక్షన్‌ల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, డాక్టర్ అజిత్, డాక్టర్ శ్రీరామ్ అందరూ కలిసి రాకేష్ భాయ్‌కి ఈ ప్రతిష్టాత్మక అవార్డును చేతికిచ్చి మస్తుగ సన్మానించిన్రు.. తెలంగాణ బిడ్డ కిర్రాక్ అవార్డు కొట్టడంతో దోస్తులంతా దిల్ ఖుష్ అయిపోతున్నరు..



## రేవంత్ అన్న సంకల్పం... నాగార్జునసాగర్‌ల వరుణ యాగం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:

రాష్ట్రంలో వానలు సమృద్ధిగా కురిసి, చెరువులన్నీ నిండి, పంటలు బ్రహ్మాండంగా పండాలని రేవంత్ రెడ్డి సర్కార్ గట్టి ప్లాన్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లీడ్ తీసుకుని ఆగస్టు 10న నాగార్జునసాగర్ విజయ విహార్‌ల 'వరుణ యాగం' ధుమ్ ధామ్‌గా జరిపిస్తున్నారు. ఎల్ నినో గొడవ వదిలిపోవాలని, కృష్ణా-గోదావరి నిండి పారాలని యాదగిరిగుట్టకు చెందిన 108 మంది వేద పండితులు 11 హోమకుండాల్లో ఈ మహా క్రతువును నడిపించనున్నారు. యాగ పూర్ణాహుతికి స్వయంగా రేవంత్ అన్ననే రాబోతుండటంతో అధికారులు ఫుల్ స్పీడ్‌లో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు!




# మందుబాబుల గుండెల్లో రైళ్లు...
## ఎల్లుండి షాపులకు తాళ్లు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:

బోనాల పండుగ వచ్చిందోచ్... మన మందుబాబుల కిక్కు దింపే బ్యాడ్ న్యూస్ తెచ్చిందోచ్.. ఈ నెల 9న హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిల ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల దాకా వైన్ షాపులు, బార్లు, కల్లు కాంపౌండ్లు అన్నీ ఫుల్ బంద్..కూకట్‌పల్లి, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ ఏరియాలల షాపులు మూసేయాలని ఖాకీ పెద్దలు గట్టి సర్క్యులర్ జారీ చేసిన్రు. రూల్స్ బ్రేక్ చేసి బ్లాక్‌ల అమ్ముదామని చూస్తే ఖేల్ ఖతమ్... సీన్ సితార్ అయితదని రప్ఫాడించే వార్నింగ్ ఇచ్చిన్రు. దోస్తులు ముందే లీటర్లు తెచ్చి పెట్టుకుంటారో లేక గప్‌చుప్‌గా ఇంట్ల కూర్చుంటారో మీరే డిసైడ్ కాండి మరి!



## ఎమ్మెల్యే వెంకటేష్ అన్న ప్లానింగ్ సూపరు...
### పార్కు ముచ్చట ఫుల్ జోరు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:

బాగ్ అంబర్‌పేట్ సీఐ కాలనీ పార్కుకు మళ్లీ కొత్త మెరుపులు తెచ్చే పనిల మన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్న గట్టిగ దిగిండు. కాలనీ జనాలు ఏమనుకుంటున్నారో తెలుసుకొని వాళ్లతో ముఖాముఖి కూర్చొని ఆల్ఫాబెట్ లెక్క అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నాడు. ఆ తర్వాత సీన్ లోకి అధికారులను పిలిచి "పనిల క్వాలిటీ తగ్గద్దు, లేట్ అస్సలు కావద్దు" అని గట్టిగనే చెప్పిండు. పెద్ద కాలనీలు, పిలగాళ్లు సేదతీరడానికి, వాకింగ్ చేయడానికి పార్కును అల్టిమేట్ గా రెడీ చేయాలని ఆర్డర్లు ఇచ్చేసిండు.. ఎమ్మెల్యే అన్న దెబ్బకు పార్కు పనులు స్పీడయితయని కాలనీ వాసులకు దిల్ ఖుష్ అయ్యిన్రు..

## పోలీసోరి పవర్ ఆట...ఆర్‌పీఐ నేత సజ్జనార్‌కు ఫిర్యాదు బాట!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:



సనత్‌నగర్ సీఐ అశోక్ లొల్లి ముదురు తోంది. ఫతేనగర్ ప్రేమ్ చంద్ ఆస్తి మ్యాటర్‌ల హైకోర్టు ఆర్డర్లు ఉన్నా లైట్ తీసుకుంటూ సీఐ ఏకపక్షంగా వేధిస్తున్నాడని ఆర్‌పీఐ నేత పేరం శివ నాగేశ్వర్ గౌడ్ సీపీ సజ్జనార్ సారకు కంప్లైంట్ ఇచ్చిండు. సొంత జాగాలోకి పోకుండా గేట్లు వేసి, సీసీ కెమెరాలు పెట్టి, వచ్చిన ప్రతిసారి పోలీసులను పంపి టార్చర్ పెడుతున్నారని రచ్చ చేసిండు. కమర్షియల్ కాంప్లెక్స్ అద్దెలు రాకుండా జేసి, జీరో ఎఫ్ఐఆర్‌లతో ఖేల్ ఆడుతున్న సీఐ అశోక్‌పై గట్టిగ ఇంక్వైరీ వేసి, కఠిన యాక్షన్ తీస్కోవాలని డీఓపెన్ గా డిమాండ్ చేసిండు..

## ఆకాశంలో మబ్బుల లొల్లి...
### కాసేపట్లో హైదరాబాద్‌ల ఉరుముల వాన!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:



హైదరాబాద్ జనులకు వాతావరణ శాఖోళ్లు, జీహెచ్ఎంసీ పెద్దలు గట్టి వార్నింగ్ ఇచ్చిన్రు.. ఇంకో గంటల నగరమంతా ఉరుములు, మెరుపులతో గట్టి వర్షం ధుమ్ము లేపబోతోందంట. ఒక అరగంట పాటు వాన దంచికొట్టేలా ఉందట. రోడ్ల మీద నీళ్లు నిలిచి ట్రాఫిక్ జామ్ అయ్యే ఛాన్స్ ఉంది కాబట్టి బైక్‌లు, కార్లు తోలేటోళ్లు జర మెల్లగా పోవాలె.. లోతట్టు ఏరియాల జనాలు అలర్ట్‌గా ఉండాలి. పనిపాట లేకపోతే ఇంట్లకెళ్లి బయట కాలు పెట్టకుర్రి. ఏమైనా లొల్లి అయితె వెంటనే డీఆర్ఎస్ టీమ్‌కి ఫోన్ కొట్టండని ఆఫీసర్లు సలహా ఇచ్చిన్రు!

## కేంద్రం దోపిడీపై జనాలు గరం...ఆగస్టు 10న జైల్ భరోతో ఖతం!



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 7:

మోదీ సర్కార్ ఎత్తేస్తున్న లేబర్ రూల్స్, స్మార్ట్ మీటర్ల లొల్లిపై సిఐటియు నేతలు సీరియస్ అయిన్రు. అంబర్‌పేట్ కోరంటి చౌరస్తాల సీఐటీయూ స్టేట్ లీడర్ పాలడుగు భాస్కర్ భాయ్ అండ్ గ్యాంగ్ కరపత్రాలు పంచుతూ గట్టిగా పిలుపునిచ్చిన్రు. క్విట్ ఇండియా రేంజ్‌ల ఆగస్టు 10న జరిగే 'జైల్ భరో' ప్రోగ్రామ్‌ను దిల్ ఖుష్‌గా సక్సెస్ చేయాలని దండోరా వేసిన్రు. ఎనిమిది గంటల డ్యూటీని 12 గంటలు చేయడం, ఉపాధి హామీ, ఫ్రీ కరెంట్‌ను బంద్ పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన్రు. దశరథ్, అజయ్ బాబు అంతా కలిసి "కేంద్రానికి చుక్కలు చూపిద్దాం..
పాలో అని జైల్ భరోకు పోదామా" అని రచ్చ లేపిన్రు!



### తెలంగాణల గద్దెనెక్కడికి బీజేపీ స్పెషల్ స్కెచ్...
ఢిల్లీల పెద్దల పంచాయతీలో అంతా సెట్!

2 లో



### భయపడొద్దు, నేనున్నాను: టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా

2 లో



### యూరప్‌లో దశాబ్దాల తర్వాత ఖగోళ వింత.. పగలే రాత్రిగా మారే అద్భుతం.. ఎప్పుడంటే?

2 లో




### పెళ్ళాం 'స్కెచ్' లీక్.. ప్రియుడితో చాటింగ్.. భర్త మైండ్ బ్లాక్!

3 లో

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## సూచీలకు ఫైనాన్షియల్ షేర్ల బ్రేక్.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7**

:దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల నష్టాలతో ముగిశాయి. ఫైనాన్షియల్, ప్రైవేట్ బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా మార్కెట్ ప్రారంభం నుంచి ఒడిదొడుకులకు లోనైంది. దిగ్గజ ఫైనాన్షియల్ స్టాక్స్‌లో బలహీనత కారణంగా ప్రధాన సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 455.59 పాయింట్లు క్షీణించి 78,499.17 వద్ద స్థిరపడింది. ఇక, నిఫ్టీ 65.35 పాయింట్లు నష్టపోయి 24,570.65 వద్ద ముగిసింది. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను తగ్గించుకోవడంతో మార్కెట్ సెంటిమెంట్ రోజంతా బలహీనంగానే ఉంది.



# ‘చేయూత’కు కసరత్తు..

## కొత్త పింఛన్లకు మార్గదర్శకాలు జారీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7**

: అర్హులైన వారికి ‘చేయూత’ పథకం ద్వారా సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు తాజా మార్గదర్శకాలతో అర్హులైన లబ్ధిదారుల జాబితాను త్వరగా రూపొందించి పంపించాలంటూ జిల్లా, మండల స్థాయి అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో అధికారులు పింఛన్లకు అర్హులైన వారి జాబితాను సిద్ధం చేస్తున్నారు. పంద్రాగస్టులోగా లబ్ధి దారులను ఎంపిక చేసి ‘చేయూత’ పథకానికి శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఐదేళ్లుగా వేల మంది వివిధ రకాల పింఛన్ల కోసం పలుమార్లు అధికారులకు దరఖాస్తులు సమర్పించి, కార్యాలయాలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజా మార్గద ర్శకాలతో కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రతి పాదనలు త్వరగా పంపించాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో మరోసారి దరఖాస్తు దారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.



## తెలంగాణల గద్దెనెక్కడికి బీజేపీ స్పెషల్ స్కెచ్..

## .ఢిల్లీల పెద్దల పంచాయతీలో అంతా సెట్!


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:**



తెలంగాణల ఎట్లనైనా పవర్ లోకి రావాలని బీజేపీ పెద్దలు గట్టిగా ఫిక్స్ అయ్యారు. అందుకోసమని ఢిల్లీ బీజేపీ హెడ్ ఆఫీస్‌ల గడబిడ నడుస్తోంది. నేషనల్ ప్రెసిడెంట్ నితిన్ నవీన్ పంచాయతీల, సునీల్ బన్సాల్, అభయ్ పాటిల్ తో పాటు మన కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్, రామచందర్ రావు లొల్లి లేకుండా ఒక్కటై కూర్చున్నారు. గింతకుముందు నితిన్ నవీన్ తెలంగాణకొచ్చి పోయినంక ఊర్లల్ల పార్టీ ఎంత గట్టిపడింది, ఏ నియోజకవర్గంలో సీన్ ఎట్లుంది అని గల్లీ లెవల్ రిపోర్టులు బయటికి తీసి మరీ లెక్కేస్తున్నాడు. గల్లీల పార్టీని ఫుల్ ఖతర్నాక్ తయారుజేసి, పక్కా వ్యూహంతో ముందుకు పోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక అసలు ముచ్చటేందంటే... ఇన్నాళ్లు గ్రూపులతో లొల్లి పడ్డ నేతలందరూ ఇప్పుడు సెట్ అయ్యారు. ఢిల్లీల కేంద్రమంత్రులను కలవడం, కలిసి ఫోటోలు దిగడం, బండి సంజయ్ ఎంపీలకు దావత్‌లు ఇయ్యడం చూస్తుంటే “ముందు ఇంట్ల లొల్లి బంద్ పెడితేనే బైట గెలవొచ్చు” అని డిసైడ్ అయినట్టు తయారైంది. మొత్తానికి ఈ ఢిల్లీ బీజేపీ మీటింగ్ తర్వాత తెలంగాణ రాజకీయంలో దోస్తులు మామూలు రచ్చ లేపేలా లేరు!

## తెలంగాణ నీటి హక్కులను కాపాడండి’

### కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు హరీశ్‌రావు లేఖ



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014లోని సెక్షన్ 85 ప్రకారం తెలంగాణకు చట్టబద్ధంగా లభించిన నీటి హక్కులను పరిరక్షించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. జీఆర్ఎంబీ (గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు) నిర్వహించనున్న 18వ సమావేశ అజెండాలోని 18.3.1, 18.3.6, 18.3.11 అంశాలను వెంటనే ఉపసంహరించాలంటూ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఆమోదించిన తెలంగాణ ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల అనుమతులను తిరిగి సమీక్షించే ప్రయత్నమే ఈ అజెండా అంశాల ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

# భయపడొద్దు, నేనున్నాను

## టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7**

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. “ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను” అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు.



## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 7:**



జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన ‘నేతన్న బీమా’, ‘నేతన్నకు చేయూత’ వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు.

## ‘ఏ దేశంపై దాడి చేసినా మూడింటిపై జరిగినట్లుగానే పరిగణించాలి’

### - పాకిస్థాన్, సౌదీ, తుర్కియే మధ్య కీలక ఒప్పందం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7:**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నడుమ ఒక సంచలన పరిణామం చోటుచేసుకుంది. భద్రతాపరమైన ఆందోళనలను సమష్టిగా ఎదుర్కొనేందుకు మూడు ఇస్లామిక్ అగ్ర దేశాలు చేతులు కలిపాయి. అణ్వాయుధ సామర్థ్యం ఉన్న పాకిస్థాన్, చమురు సంపన్న దేశం సౌదీ అరేబియా, నాటోలో అత్యంత బలమైన సైన్యం ఉన్న తుర్కియేలు ఒక చారిత్రక రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ‘మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్’ పేరుతో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, ఈ మూడింటిలో ఏ ఒక్క దేశంపై దాడి జరిగినా దాన్ని మూడింటిపై జరిగిన దాడిగానే పరిగణిస్తారు.

## ప్రధాని మోడీతో ఏక్‌నాథ్ షిండే భేటీ.. సరికొత్త ఊహాగానాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7:**

ఢిల్లీలో ప్రధాని మోడీతో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే భేటీ అయ్యారు. ఈ సమావేశం సరికొత్త రాజకీయ ఊహాగానాలకు తెరలేపుతోంది. మహారాష్ట్రలో ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుని.. షిండేను తిరిగి మహారాష్ట్ర సీఎంను చేయాలని కేంద్రం భావిస్తున్నట్లుగా కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోడీతో షిండే సమావేశం అయినట్లుగా తెలుస్తోంది.



## ఆయన సర్టిఫికెట్ మాకు అవసరం లేదు..

### మోహన్ భగవత్ వ్యాఖ్యలకు ప్రియాంకాగాంధీ కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7:**



జెన్–జీ యువతకు మద్దతుగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. జెన్–జీ యువతకు మోహన్ భగవత్ నుంచి ఎలాంటి ధ్రువీకరణ అవసరం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ప్రియాంక గాంధీ.. “వారికి మోహన్ భగవత్ నుంచి ఎలాంటి సర్టిఫికెట్ అవసరం లేదు.” అని వ్యాఖ్యానించారు.జూలై 20న పేపర్ లీకేజీ అంశంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## తమిళనాడు సీఎం విజయ్‌కి బిగ్ రిలీఫ్..

### విడాకుల పిటిషన్ వెనక్కి తీసుకున్న భార్య సంగీత

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7:**



తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత దళపతి జోసెఫ్ విజయ్, ఆయన భార్య సంగీత విడాకుల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. విజయ్ నుంచి విడాకులు కోరుతూ గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను ఆయన భార్య సంగీత వెనక్కితీసుకున్నారు. ఈ మేరకు చెంగల్పట్టు కుటుంబ సంక్షేమ న్యాయస్థానంలో (ఫ్యామిలీ కోర్టు) విజ్ఞప్తి చేయగా, స్పందించిన న్యాయమూర్తి ఈ విడాకుల కేసును అధికారికంగా ‘ ముగిస్తున్నట్లు తీర్పు వెలువరించారు. సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి, తమిళనాడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన దళపతి విజయ్ వ్యక్తిగత జీవితంపై గత కొన్ని నెలలుగా తీవ్ర చర్చ నడుస్తున్న విషయం తెలిసిందే.

### ‘ఆ తేదీల్లో పార్లమెంటు సమావేశాలకు తప్పక హాజరుకావాలి’

### - ఎంపీలకు విప్ జారీ చేసిన కాంగ్రెస్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7:**



వచ్చే వారం పార్లమెంట్‌లో కీలకమైన అంశాలు చర్చకు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. ఈ నెల 10, 11, 12న సభ్యులందరూ తప్పనిసరిగా సభకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ మేరకు రాజ్యసభ కాంగ్రెస్ చీఫ్ విప్ జైరామ్ రమేష్ తమ సభ్యులకు మూడు లైన్ల విప్ జారీ చేశారు. ఉదయం 11 గంటల నుంచి సభ ముగిసే వరకు ఉండి పార్టీ వైఖరికి మద్దతు ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులకు కూడా ఇదే విధమైన విప్‌ను జారీ చేశారు. వచ్చే వారం పార్లమెంట్‌లో విదేశీ విరాళాల చట్ట సవరణ బిల్లు చర్చకు వచ్చే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు మా అంతర్గత విషయం: అమెరికాకు భారత్ గట్టి కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7**

విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు–2026 పై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన విమర్శలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు అనవసరమని స్పష్టం చేసింది. విదేశీ నిధుల నియంత్రణకు సంబంధించి అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది.అమెరికాకు చెందిన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి రైలీ మూర్ ఆగస్టు 4న మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు క్రైస్తవులపై జరుగుతున్న స్పష్టమైన దాడి అని ఆరోపించారు.



## యూరప్‌లో దశాబ్దాల తర్వాత ఖగోళ వింత..

## పగలే రాత్రిగా మారే అద్భుతం.. ఎప్పుడంటే?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7:**



ప్రపంచవ్యాప్తంగా ఖగోళ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంపూర్ణ సూర్యగ్రహణం 2026 ఆగస్టు 12న ఏర్పడనుంది. ఈ అద్భుత దృశ్యం యూరప్ ప్రధాన భూభాగంపై దశాబ్దాల తర్వాత కనువిందు చేయనుండటం విశేషం. ఈ గ్రహణం సమయంలో చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కప్పివేయడంతో, నిర్దిష్ట ప్రాంతాల్లో కొద్ది నిమిషాల పాటు పగలే రాత్రిని తలపించేలా వాతావరణం మారిపోతుంది. ఈ సంపూర్ణ సూర్యగ్రహణ మార్గం రష్యాలోని ఉత్తర ప్రాంతంలో ప్రారంభమై, ఆర్కిటిక్, గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్‌లోని పశ్చిమ భాగం మీదుగా ప్రయాణిస్తుంది. అనంతరం స్పెయిన్‌లోని ఉత్తర, తూర్పు ప్రాంతాలు, పోర్చుగల్‌లోని ఈశాన్య భాగంలోకి ప్రవేశిస్తుంది. దీంతో స్పెయిన్‌లోని బిల్బావో, జరగోజా, వాలెన్సియా, పాల్మా డి మల్లోర్కా వంటి నగరాలతో పాటు ఐస్‌లాండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో పగటిపూట పూర్తి చీకట్లు అలుముకుంటాయి. సంపూర్ణ గ్రహణం గరిష్ఠంగా 2 నిమిషాల 18 సెకన్ల పాటు కొనసాగుతుందని అంచనా. స్పెయిన్‌లో సూర్యాస్తమయానికి ముందు సాయంత్రం వేళ ఈ గ్రహణం ఏర్పడుతుండగా, ఐస్‌లాండ్‌లో మాత్రం సూర్యుడు ఆకాశంలో ఎత్తులో ఉన్నప్పుడే కనిపిస్తుంది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాలి NEWS
Local 2 GlobaL
జనరల్ న్యూస్ https://epaper.eyyaltynews.in/
శుక్రవారం 07 ఆగస్టు 2026
చూసి ముర్వాలే



## బీచ్‌లో దేవియాని దుమ్ము..
# క్రోచెట్ లుక్ కేక..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:**

బీచ్ ఒడ్డున దేవియాని శర్మ స్టైల్ చూస్తే నెటిజన్లకు నిద్ర పట్టడంలేదు. క్రోచెట్ అవుట్‌ఫిట్‌లో రాతి తీరాన కూర్చొని, చేతిపై గడ్డం అనిస్తూ ఇచ్చిన పోజ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. కాన్ఫిడెన్స్, గ్లామర్, స్టైల్ మూడూ కలిపి ఒక్క ఫ్రేమ్‌లో దించేసిన దేవియాని.. ఈ లుక్ మాత్రం నెక్స్ట్ లెవలె






# కొరియన్ కనకరాజుతో వరుణ్ బావ రచ్చ..
## థియేటర్లలో నవ్వుల ముచ్చట రంబోలా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:**

హిట్టు లేక సతమతమవుతున్న మెగా హీరో వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'తో గట్టిగా కొట్టేసిండు..మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో వచ్చిన ఈ ఇండో-కొరియన్ హారర్ కామెడీ సినిమా ప్రీమియర్లకే మైండ్ బ్లాంక్ అయ్యే రెస్పాన్స్ వచ్చింది. మన రెండు రాష్ట్రాల్లో వేసిన 125 షోలలో 100 షోలు హౌస్‌ఫుల్ అయిపోయి రికార్డు క్రియేట్ చేశాయి. అనంతపురం కుర్రాడిగాలసీమ యాసలో, కొరియన్ డాన్ ఆత్మగా కొరియన్ భాషలో వరుణ్ బావ డ్యూయల్ రోల్‌లో జీవించేసిండు. ఇక సత్యతో కలసి ఆయన చేసిన కామెడీ రచ్చకైతే థియేటర్లో జనాలు కడుపుబ్బా నవ్వి పడిపోతున్నారు. హారర్, కామెడీ, ట్విస్టులు దట్టించి కొట్టిన ఈ సినిమాతో వరుణ్ బావ ఖాతాలో పక్కా కిర్రాక్ హిట్ పడిపోయినట్టే!



## రాయ్ లక్ష్మి కిర్రాక్ పోజు..
# చూస్తే షాకే..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:**

నీలిరంగు శాటిన్, చిరిగిన డెనిమ్ షార్ట్ వేసి, చెక్క దూలానికి ఆనుకుని స్టైల్‌గా నిలబడ్డ రాయ్ లక్ష్మిని చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే భయ్యా.. ఆ కటౌట్ డ్రెస్సులో పటాకా లాగా మెరిసిపోతూ, ఆత్మవిశ్వాసంతో గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. గ్లామర్ బాంబ్లాగా ఉన్న ఈ పోజు చూసి ఫ్యాన్స్ అంతా దిల్ ఖుష్ అయిపోతున్నారు.



## బికినీ లుక్‌లో పోరి రచ్చ రంబోలా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:**

పచ్చటి ప్రకృతి నడుమ, పాతకాలపు రేయిలింగ్ పట్టుకుని మన నిహారిక రైజాదా ఇచ్చిన పోజు చూస్తే దిమ్మ తిరిగిపోవాల్సిందే

## పచ్చటి ప్రకృతిలో నిహారిక
# కిర్రాక్ పోజు..

భయ్యా.. ఫ్లోరల్ బికినీ వేసి, అవుట్‌డోర్ గ్లామర్‌తో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. అటూ ఇటూ సెగలు రేపే రూపంతో, చూసేటోళ్లకు చూపు తిప్పుకోకుండా నిలబెట్టేసింది. ఈ ఆకర్షణీయమైన లుక్ చూసి జనాలు "ఏం గ్లామర్ రా బాబు, నెక్స్ట్ లెవెల్ అస్సలు!" అంటూ ఫిదా అయిపోతున్నారు.



## ఎర్ర చీరలో ప్రిషా సింగ్
# కేక పోజు..
## బ్యాక్‌లెస్ బ్లౌజ్‌తో పోరగాళ్లకు గుండెపోటు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:**

ఎర్రటి చీర కట్టి, దానికి తోడు జరికాంతి బంగారం రంగు బ్యాక్‌లెస్ బ్లౌజ్ తగిలించి మన ప్రిషా రాజేష్ సింగ్ ఇచ్చిన పోజు చూస్తే దిమ్మ తిరిగిపోవాల్సిందే.. కెమెరాకు వీపు చూపిస్తూ, ఆ క్లిష్టమైన ఎంబ్రాయిడరీ మెరుపులతో నాటు గ్లామర్ ఒలికించింది. సాంప్రదాయ సొగసును, సమ్మర్ సెగను మిక్స్ చేసి ఇట్ల వీపు మెరిపిస్తే చూసేటోళ్లకు దిక్కు తోచలేదు. ఈ సుందరమైన లుక్ చూసి హైదరాబాద్ జనాలు "ఏం షో రా బాబు, కిర్రాక్ అంతే!" అంటూ ఫిదా అయిపోతున్నారు.

## పెళ్ళాం 'స్కెచ్' లీక్.. ప్రియుడితో చాటింగ్.. భర్త మైండ్ బ్లాక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:**

డోర్నకల్లు బయట ఓ గమ్మత్తు దందాపడ్డది. ఇద్దరు పిల్లలున్నా, ఒకమ్మాయి ప్రియుడితో కలిసి భర్తనే లేపేయడానికి స్కెచ్ వేసింది. 'యాక్సిడెంట్ చేసి చంపేయ్, లేకపోతే నేనే సస్తా' అని ప్రియుడికి వాట్సాప్, ఇన్‌స్టాలో మెసేజ్‌లు పంపింది. ఖమ్మం సాయిప్రభాత్ నగర్‌లో ఉండే భర్త రాజేశ్వరరావు ఒకరోజు సడన్‌గా ఇంటికొచ్చి చూస్తే.. పెళ్ళాం వేరేటోడితో క్లోజ్‌గా కనిపించింది. అనుమానం వచ్చి ఆమె ఫోన్ చెక్ చేస్తే ఈ మర్డర్ ప్లాన్ చాటింగ్ బయటపడ్డది. భయపడిపోయిన భర్త వెంటనే ఆ డిజిటల్ ప్రూఫ్‌లన్నీ పట్టుకొని డోర్నకల్లు పోలీస్ స్టేషన్‌కు పోయి కంప్లైంట్ ఇచ్చిండు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తదుపరి విచారణ కేసును ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం పోలీసులు ఆ లవ్ అండ్ మర్డర్ ట్రాక్‌పై గట్టిగా ఆరా తీస్తున్నారు.






## మహేష్ 'వారణాసి'కి పెద్ద తలనొప్పి!
# జక్కన్న సెక్యూరిటీని జల్లెడ పట్టిన లీకులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7:**

ఫోన్లు బంద్, ఐడీ కార్డులు మస్ట్.. అసలు ఈగ కూడా దూరని రాజమౌళి సెట్స్‌లోనే లీకుల గోల మొదలైంది..మన మహేష్ బాబు, ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న గ్లోబల్ అడ్వెంచర్ మూవీ 'వారణాసి' షూటింగ్ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా కొడుతున్నాయి. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయి, మెయిన్ యాక్షన్ సీన్స్ అయిపోతున్న టైంలో.. ఈ సీక్రెట్ క్లిప్పులు బయటకు రావడంతో జక్కన్న టీంకు పెద్ద షాక్ ఇచ్చింది. లోపలి మనుషులే లీక్ చేస్తున్నారా లేక బయటోళ్లు గోడ దూకి తీస్తున్నారా అర్థం కాక టీం ఆందోళనలో పడింది. లీకులకు చెక్ పెట్టేందుకు ఇప్పుడు సెట్స్ దగ్గర నిఘాను ఇంకా టైట్ చేసి, రాజమౌళి గ్యాంగ్ ఫుల్ అలర్ట్ అయిపోయింది!

# వా... గౌడ్ సాబ్ ...
## కల్లు దొంగల మైండ్ బ్లాంక్ చేసిండు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 7:**




ఇండ్లు, గృహోపకరణాలకు సీసీ కెమెరాలు పెట్టడం రోటీనే కానీ, మన శ్రవణ్ గౌడ్ ఏకంగా తాటిచెట్టుకే సోలార్ సీసీ కెమెరా తగిలించి రచ్చ చేసిండు భయ్యా..యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన ఈ గీత కార్మికుడు రాత్రంతా రెక్కలు ముక్కలు చేసుకుని గీసిన కల్లును దొంగలు ఎత్తుకెళ్తుంటే తట్టుకోలేకపోయాడు. కరెంట్ లేకపోయినా నడిచేలా సోలార్ సీసీ కెమెరాను తాటిచెట్టు పైన ఫిక్స్ చేసి, కల్లు ముంతల లైవ్ విజువల్స్ తన ఫోన్ లోనే చూసుకునేలా ప్లాన్ చేసిండు. ఈ కిర్రాక్ టెక్నాలజీ స్కెచ్‌తో దొంగల గుండెల్లో రైళ్లు పరిగెత్తి, అటువైపు రావడం కూడా బంద్ చేసింర్రు. కష్టాన్ని కాపాడుకోవడానికి శ్రవణ్ గౌడ్ వేసిన ఈ వినూత్న స్కెచ్ చూసి జనాలు "దిమాక్ అంటే నీదేరా భయ్యా!" అంటూ శభాష్ అంటున్నారు.

## రన్ అవుట్ కాదమ్మా... డాగ్ క్యాచ్..! సిటీ బయట పల్లెల చిచ్చరపిడుగుల కిరాక్ క్రికెట్!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 7**

పోరగాళ్లకు క్రికెట్ ఆడాలంటే కసి ఉంటే చాలు భయ్యా, లొకేషన్ ఏదైనా బ్యాటు పట్టడం ఖాయం.. కొండల నడుమ ప్లేయర్లు తక్కువైతే ఏం చేశారు అనుకున్నారు.. మన పెంపుడు కుక్కలనే మైండ్ బ్లోయింగ్ కీపర్లుగా, ఫీల్డర్లుగా దింపేశారు. బంతిని చూసి పళ్లతో ఏకాగ్రతగా క్యాచ్ పట్టుకుంది రా బాబోయ్... ఆ వికెట్ కీపింగ్, డైవింగ్ రిఫ్లెక్సెస్ చూసి క్రీజులో ఉన్న పోరాటే షాక్.. ఐపీఎల్ టీమ్స్ కూడా ఈ డాగ్స్‌ని ఫీల్డింగ్ కోచ్‌లుగా బెట్టుకోడానికి నెటిజన్లు రచ్చ రచ్చ కామెంట్లు పెడుతున్నారు. అటు పక్క ఆవులు మేస్తుంటే, ఇటు కుక్కల కీపింగ్ నడుమ పోరగాళ్లు ఆడుతున్న ఈ స్పోర్ట్స్ స్పిరిట్ వీడియో ఎక్స్‌లో గట్టిగా వైరల్ అవుతోంది!

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396